అడల్ట్స్ ఓన్లీ!

# వగలమారి!

**-భూపతి రామారావు**


సుందరి పేరుకు తగ్గట్టే అందమైంది. ఇరవై సంవత్సరాల్లోపు వుంటాయి. తెల్లగా, ఎత్తుగా, ఎత్తుకు తగ్గ లావు, వంకీల జుట్టు, పోత పోసిన బంగారు బొమ్మలా, ఎల్లోరా శిల్పంలా వుంటుంది. కోల ముఖం, కోటేరులాంటి ముక్కు, చారడేసి కళ్లు, ముత్యాల్లాంటి పలువరస, ఏ గొప్పింటి బిడ్డో అనుకొంటారుగాని, పనిమనిషంటే ఎవరూ నమ్మరు. చూపు మళ్లించలేని సొగసరి! కవుల కావ్యనాయికకు కాస్త అటూ యిటూగా వుంటుంది!


ఆమె శ్రీదేవిగారింట్లో పనికి కుదిరింది. వచ్చేటప్పుడు మాసినబట్టల్తో, చింపిరి జుట్టుతో పెంటమ్మలా కావాలనే అలా తయారై వచ్చింది.

శ్రీదేవి వుమెన్స్ కాలేజీలో లెక్చరరు. వాళ్లాయన వెంకట్రావు డాక్టరు. వాళ్లకి పెళ్లై అయిదు సంవత్సరాలైనా అప్పుడే పిల్లలు వద్దనుకున్నారు.

సుందరి పనికోసం వచ్చినపుడు, ఆమెను చూడగానే ముందు వద్దనేసింది శ్రీదేవి. తనకూ ఎవరూ లేరని, మామయ్య పెంచుతున్నాడనీ, రెండు పూటలా అన్నం పెట్టి ఎంత జీతమిచ్చినా చాలనీ, వాళ్ల దగ్గర ఓ పంచన పడివుంటాననీ కళ్లనీళ్ల పర్యంతమై బ్రతిమాలింది.

ఆమె అమాయకపు చూపులకూ, చెప్పుకున్న బాధలకూ జాలిపడి, మంచిదానిలా వుందనుకొంది. తమ దగ్గర పనిచేసే మనిషి అర్ధాంతరంగా మానేయటం, ఎంత ప్రయత్నించినా మరో మనిషి దొరక్క అన్ని పనులూ తనే చేసికొని, వండి, తాను యింత తిని, మధ్యాహ్నానికి కేరియరు కట్టుకొని, భర్తకు అన్నీ డైనింగ్ టేబులు మీద అమర్చి ఆదరాబాదరా కాలేజీకి పరిగెట్టి, సాయంత్రం వరకు ఆ కోతులతో వేగి, మళ్లీ యింటికొచ్చి అంట్లు తోముకొని, వంట చేసుకొని-తీరికలేని పనులతో సతమతమవుతూ అలసిపోతుంది. ఆ పరిస్థితుల్లో సరదాలు, షాపింగ్‌లు, సినిమాలకు దూరమైంది. ఇంకా చెప్పాలంటే-తినగానే అలసి వుండటంతో పక్క చేరగానే మత్తుగా నిద్రపోవటం తప్పు, భర్తతో ముద్దూ ముచ్చట్లు లేవు. ఏ రాత్రో భర్తలేపితే విసుక్కొనేది. అతను మర్నాడు, త్వరగా ఓ పని మనిషిని పెట్టుకు తగలడు అనటం--దొరికితే ఎంతైనా యిచ్చి పెట్టుకొందును, దొరకటంలేదని ఆమె విసుక్కోవడం-నెలనుంచీ జరుగు






తోంది.

చివరికి శ్రీదేవి అవుట్ హౌస్‌లో వుండి వంటతో సహా అన్నిపనులూ చేయడానికి సుందరిని మాట్లాడి పనికి పెట్టుకొంది.

ఆ సాయంత్రానికి చిన్న ట్రంకుపెట్టెతో అవుట్ హౌవుస్‌లోకి దిగి, పని ప్రారంభించింది, సుందరి.

శుభ్రంగా అంట్లుతోమి, ఇల్లువాకిళ్లు వూడ్చి, ముగ్గులుపెట్టి, వంటలు చేసి అయ్యగార్ని, అమ్మగార్ని పంపి బట్టలుతుకుతోంది. ఎంతో అణకువతో, నమ్మకంగా, చెప్పకుండానే అన్ని పనులూ చేయటం వల్ల శ్రీదేవికి ఆమెపై బాగా నమ్మకం కలిగింది.

ఓ నెల సుందరిని పరీక్షించిన శ్రీదేవి, ఆమెలో ఏ చెడూ కనిపించకపోవటంతో యింటి బాధ్యత పూర్తిగా ఆమెకు అప్పగించేసింది.

ముందు పెంటచ్చిలా వుండే సుందరి రానురాను చక్కగా తయారవటం మొదలుపెట్టింది.

ఓ నెల పోయిన తర్వాత ఒకతను వస్తే అతన్ని తీసికొచ్చి-మా మావయ్య అని వారికి పరిచయం చేసింది. అతనికి ముప్పై సంవత్సరాలుంటై, నాలుగు రోజులుండి వెళ్లిపోయాడు.

డా.వెంకట్రావు మధ్యాహ్నం రెండు గంటలకు హాస్పిటలు నుంచి రాగానే సుందరే వడ్డించేది. అతను తింటూంటే కొసరి కొసరి వడ్డిస్తూ, చిరునవ్వులు నవ్వటం, పైట జార్చటం, చేతులు తగిలించటం, దగ్గరగా రాసుకు తిరగటం, కల్పించుకొని కబుర్లు చెప్పటం చేస్తూండేది. ఆమె చేష్టలకు అభ్యంతరం చెప్పక ఆబగా చూస్తుండేవాడు. అతను పడుకొంటే కల్పించుకొని ఆ బెడ్‌రూమ్‌లోకెళ్లి హొయలు వలకబోసేది. వెంకట్రావు పిచ్చి చూపులు చూసేవాడు. ఓ పిల్లాడి ముందు పళ్లెం నిండా స్వీట్లు పెట్టి తినొద్దన్నట్టు అయింది అతని పరిస్థితి.

★★★

ఓ రోజు వెంకట్రావు వచ్చేటప్పటికి కావాలనే స్నానం చేస్తోంది సుందరి. స్కూటరు చప్పుడు విని చిన్నగా నవ్వుకొంది. అతను లోనికి వస్తూనే ''సుందరీ!'' అని పిల్చాడు.

''స్నానం చేస్తున్నానండీ! అయిపోయింది వస్తున్నాను'' అంది బాత్‌రూమ్ లోంచి.

ఆ దంపతులు ఉద్యోగాలకు వెళ్లగానే ఇక యింట్లో ఆమె యిష్టారాజ్యం! వాళ్ల బాత్‌రూమ్‌లోనే స్నానాలు.

వెంకట్రావు పంచె కట్టుకొని గది బైటికి వస్తుంటే, సుందరి బైటికొచ్చి తలుపు గడియపెట్టి అతని ఎదురుగా నిల్చుంది.

ఆమెను చూసి నిలబడిపోయాడు ఇంతింత కళ్లు చేసుకొని చూస్తూ-

గుండెలపైకి తువాలు కట్టుకొంది. వళ్లు బంగారంలా మెరుస్తోంది. తడిసి బిగిసెక్కిన వక్షోజాలు తువాల్లోంచి పొడుచుకొచ్చి వెక్కిరిస్తున్నాయి. జబ్బల నునుపు, మోకాళ్ళపైన తువాలు క్రింద మెరుస్తూ కనిపించే తొడలు అతనిలో మగతనాన్ని రెచ్చగొట్టాయి. ఆమె కదలకుండా అలాగే నిల్చొని నవ్వుతోంది.

**గుండెలపైకి తువాలు కట్టుకొంది. వళ్లు బంగారంలా మెరుస్తోంది. తడిసి బిగిసెక్కిన వక్షోజాలు తువాల్లోంచి పొడుచుకొచ్చి వెక్కిరిస్తున్నాయి. జబ్బల నునుపు, మోకాళ్ల పైన తువాలు క్రింద మెరుస్తూ కనిపించే తొడలు అతనిలో మగతనాన్ని రెచ్చగొట్టాయి. ఆమె కదలకుండా అలాగే నిల్చొని నవ్వుతోంది.**

అతనిలో కోరికలు చెలరేగాయి. అమాంతం వెళ్లి ఆమెను వాటేసుకుని గట్టిగా ముద్దుపెట్టుకున్నాడు. ముందు కాస్త బెట్టు చేసింది. అతని ముద్దుతో రెచ్చిపోయి, గట్టిగా వాటేసుకొని ముద్దులతో ముంచేసి, అతన్ని వదలి బెడ్‌రూమ్‌లోకి పరుగెట్టింది. అతను ఆవేశంగా వెళ్లి పట్టుకోబోతుంటే, చేతిలోకి తువాలు ఊడివచ్చింది. నగ్నంగా నిలబడిపోయింది సుందరి.

ఆపాదమస్తకం ఆమెను చూచాడు.

ఆ వళ్లువంపులు, యవ్వనపు పొంగులు పిచ్చెక్కించాయి. చెయ్యి తిరిగిన శిల్పి తన నేర్పునంతా వుపయోగించి చెక్కిన పాలరాతి బొమ్మలా వుంది.

ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు ఆ బిగి అమృత కలశాలు ఎగిసిపడ్తూ అతన్ని ఆహ్వానిస్తున్నాయి. ఆమె పెదాలు అదురుతున్నాయి. కళ్లు మత్తుగా అర్ధనిమీలితాలవుతున్నాయి. కామోద్దీపనంతో నిలువలేక తూలిపోతోంది.

వెంకట్రావు గభాలున ఎత్తి మంచం మీద పడుకోబెట్టి కోడెగిత్తలా ఆమె పైకి దాడిచేశాడు. పారిపోతాడేమోనన్నట్టు అతన్ని చేతులతో బంధించి, తన ఎదకు గట్టిగా హత్తుకొంది.

గంట తర్వాత సుందరి, వెంకట్రావు ఆనందంగా మంచం వదలి కంచాలు చేరి తృప్తిగా భోం చేశారు.

ఆరోజు మొదలు ప్రతీరోజూ ఎన్నో రకాలుగా కోర్కెలు తీర్చుకొంటూ ఆ మంచాన్ని పావనం చేస్తున్నారు. మొగుడూపెళ్లాల్లా, అడ్డూ అదుపు లేకుండా.

సాయంత్రం శ్రీదేవి ఇంటికి చేరేసరికి ఏమీ ఎరుగని నంగనాచిలా అతనికి దూరంగా, ఎప్పటిలాగే తప్పుకు తిరిగేది-అనుమానం కలక్కుండా, వెంకట్రావైతే ఆమెవైపు కన్నెత్తైన చూచేవాడు కాదు. ఎంత బుద్ధిమంతుడు నా మొగుడు, అని శ్రీదేవి చాలాసార్లు మురిసిపోయింది.

అతన్ని వలలో వేసుకొని, ఆనందాల అంచులు చూపుతూ వందలు, వేలు గుంజు

## A జోక్స్

### అబార్షన్

''పెళ్లిచూపులనాడు కాస్తంత లావుగా కన్పించావు... ఇప్పుడేమో బాగా సన్నబడ్డావు. డైటింగా?'' అడిగాడు శోభనం గదిలో భార్యని.

''అబ్బే కాదండీ! అబార్షన్'' అనేసి నాలిక్కర్చుకుంది భార్య.

★★★

### నో ప్రాబ్లమ్

''లేడీస్ ప్రాబ్లమ్‌ను దృష్టిలో పెట్టుకుని పెళ్లి ముహూర్తం పెట్టుకుందామని మా వాళ్లంటే ఎప్పుడైనా పర్లేదన్నారంట కదా, మీ వాళ్లు?'' అడిగాడు భర్త తమ శోభనం నాడు భార్యను.

''మూడు నెలల క్రిందటే నాకు మెన్సస్ రావడం ఆగిపోయిందండీ మరి'' చెప్పిందా భార్య.

-తమ్మిశెట్టి భుజంగరావు(పాలకొల్లు)

★★★

### పేరు

మాస్టారు కొత్తగా వచ్చిన అమ్మాయిని అడుగుతున్నారు- ''అమ్మాయ్! నీ పేరేంటి?''


''మాలాడీ సార్'' అందా అమ్మాయి.

''అమ్మా! అది వాడటానికి నీకింకా రోజులు ముందున్నాయిగానీ నేనడిగింది నీ పేరు''

''నా పేరు మాలా డీ యే సార్. 'డీ. మాల' అన్న మాట''

-అద్దంకి శ్రీరామచంద్రమూర్తి(హైదరాబాద్)

తేంది సుందరి. కట్టుకొన్న పెళ్లాం దగ్గర పొందని దివ్యానుభూతి యేదో ఆ పనిపిల్ల నుంచి పొందుతూ- అది నీచమనిగాని, హేయమనిగాని, భార్యకు ద్రోహం చేస్తున్నాననిగాని ఊహామాత్రంగా కూడా అనుకోలేదు వెంకట్రావు. అందుకే సుందరి అడుగులకు మడుగులొత్తుతూ, కోరినవీ, కోరనివీ కూడా తీరుస్తూ ఆమెకింకా చేరువయ్యాడు.




అతను అలా మారటానికి పరిస్థితుల ప్రభావమే కాదు, ఆ పెళ్లాం కూడా కారణమే. ఇద్దరూ పొంగులు వారే యవ్వనంలో వున్నారు. రాత్రిళ్లు నిద్దరికి శలవిచ్చి ఇద్దరూ కోర్కెలు తీర్చుకోవాలి. భర్త ఆకలెరిగి అన్నం పెట్టినట్టే, అతని వాంఛలూ తీర్చాలి. అందుకే భార్యని 'శయనేషు రంభ' అన్నారు. పెట్టేటప్పుడు తల్లిలా, ప్రక్కపై రంభలా రెచ్చగొట్టి కోరికలు తీర్చాలి. కడుపునిండిన వాడు కాఫీ హోటలుకెళ్లడు. కోరికలు తీరినవాడు పరకాంత పొందుకోరడు. కోరికలు తీరకపోతే చెడు తిరుగుళ్లు తిరగాలని వుందా? అనొచ్చు.

ఇది త్రేతాయుగం కాదు, ఈ మగాళ్లు శ్రీరామచంద్రులూ కాదు, పెళ్లాలు దూరంగా వుంటే మడి కట్టుకూర్చోటానికి!

శ్రీదేవి కాలేజీలో నాలుగైదు పీరియడ్సు వాగి, వాగి అలసిపోయి ఇంటికొచ్చి స్నానం చేసి, భోంచేసి పడుకోగానే, మగతగా నిద్రపోతుంది. భర్త ఏ రాత్రో లేపితే బద్ధకం తీరి, కోరిక కల్గితే సహకరిస్తుంది. లేదా విసుక్కోటమో, నిద్దరోతూనే శరీరాన్ని అప్పగించటమో చేస్తుంది. నిద్రించేవాళ్లు శవంతో సమానమంటారు. ఆ జీవచ్ఛవంతో సంభోగం సంతోషమా? అందుకే ఉద్యోగం చేసే ఆడవాళ్లు అలసిపోవటానికి అవకాశం ఎక్కువ గనుక- అలుపు సొలుపులు ఓ గంట దూరం చేసి భర్తల సేవ చేసుకొంటే యిద్దరికీ ఆనందం, మేలు!

వయసులో వున్న పిల్లను పనిలో పెట్టుకోటానికి ముందు సంకోచించినా, సుందరి అమాయకపుచూపులు, చెప్పిన కష్టాలు నిజమని నమ్మి పనికి పెట్టుకొంది. పెట్టుకున్నా, తర్వాత ఇంటినీ, భర్తనీ ఆమెకు అప్పగించటం పెద్ద తప్పు. నమ్మించి గొంతు కోస్తుందనుకోలేదు. అది గొంతే కోసి వూరుకోలేదు. కొంపే కూల్చటానికి ప్రయత్నిస్తుందనీ, అందుకు పకడ్బందీగా ప్లాను సాగుతోందనీ- ఆ భార్యాభర్తలకు తెలీదు. అమాయకపు చూపులతో, మాటలతో అమ్మగారిని, అయ్యగారినీ తన వుచ్చుల్లో బంధించింది.

ఆరోజు, రోజులా ఆ యిద్దరి కార్యక్రమం పూర్తయిన తర్వాత వెంకట్రావు గుండెలపై పడుకొని ముఖానికి ముఖం ఆనించి, సున్నితంగా అతని పెదాలను చుంబిస్తూ-

''నేను ఒకటి అడుగుతాను కాదనరుగా!'' అంది సుందరి.

''ఏంటి?'' అన్నాడు అనుభవించిన ఆనందం నుంచి పూర్తిగా తేరుకోకుండా.

''కాదనని మాటివ్వండి?'' గోముగా అంది.

''ఏనాడు కాదన్నాను? అడుగు''

''మా అమ్మ ప్రాణాపాయస్థితిలో వుందట. ఆపరేషన్ చెయ్యాలట. గుంటూరు హాస్పిటల్లో చేర్చారట! ఏభై వేలు అవుతాయట-మీరు ఆ డబ్బు సర్దుతారా?'' ఎంతో బాధగా అడిగింది.

ఆ మాటతో వులిక్కిపడ్డాడు.

''అంత డబ్బు నా దగ్గరెక్కడిది? వెయ్యో రెండు వేలో అయితే యివ్వగలను-'' అన్నాడు ముఖం మాడ్చుకొని-

''ఇళ్ల స్థలం కొనటానికి నిన్న డబ్బు తెచ్చారుగా'' గుర్తుచేసింది.

''అదా! అది నాది కాదు, అమ్మగారిది'' అన్నాడు.

''అందులోదివ్వొచ్చుగా?- మా అమ్మని బ్రతికించండి. మీ రుణం వుంచుకోను'' అంది.

''ఇచ్చి ఆమెకేం చెప్పాలి? ఈ సాయంత్రం ఆ మూడు లక్షలూ స్థలానికి అడ్వాన్స్ యివ్వాలి. వీలుపడదు'' అన్నాడు.

అంతే- గభాలున లేచి, ఏడుస్తూ జాకెట్టు చించుకొని, పిచ్చిదానిలా వళ్లు రక్కుకొని, చీర చుట్టుకొని గబగబా తలుపుతీసి బైటికెళ్లి-

''అయ్యో! అయ్యో! నన్ను చెరిచేశాడు బాబో-మావో-ఓ మావో-ఈయన నన్ను రేప్ చేశాడు'' కేకలు పెడ్తూ, పెద్దగా ఏడుస్తోంటే-

వెంకట్రావు గబగబా పంచె కట్టుకొని బైటికొచ్చి కంగారుగా-

''సుందరీ! సుందరీ! ఏంటిది? ఆపు'' అంటూ ఆమెను పట్టుకోబోయాడు.

ఆమె విదిలించుకొని యింకా గట్టిగా ఏడుస్తూ చుట్టుప్రక్కల వాళ్లు వినేటట్టు ''నన్ను బలవంతం చేశాడు, చెరిచేశాడు'' అంటోంది.

ఆమెను సముదాయించటానికి వెంకట్రావు ప్రయత్నిస్తోంటే, ఎక్కణ్నించి వూడిపడ్డాడో ఆమె మామ పరుగున వచ్చి-''ఏంటి? ఏం జరిగింది?'' అని కంగారుగా అడిగాడు.

''మామా! నా బ్రతుకు నాశనమైపోయింది. నన్ను మానభంగం చేశాడు, నన్ను పాడు చేశాడు'' గోడు గోడున నెత్తీ నోరు కొట్టుకొని ఏడుస్తోంది.

ఆమె మామ పట్టరాని కోపంతో-

''ఒరేయ్! ఎంత పని చేసావురా? నా మేనకోడల్ని పాడు చేస్తావా? నిన్ను-'' అంటూ పిడికిళ్లు బిగించి మీదికొస్తుంటే, వెంకట్రావు భయంగా-

''ఆగు-తొందరపడకు, నేను చెప్పేది విను, లోనికి రండి-'' అన్నాడు.

''ఏంట్రా వినేది? ఆ పిల్లని పాడుచేసి యింకేంట్రా చెప్పేది? సుందరీ-పద పోలీసు స్టేషనుకెళ్లి రిపోర్టిద్దాం'' అన్నాడు.

ఆ మాటలతో హడలిపోయాడు వెంకట్రావు తప్పు జరిగింది. అది యిద్దరూ మనస్ఫూర్తిగా చేశారు. డబ్బు యివ్వలేదని ఎదురు తిరిగింది. పోలీస్ రిపోర్టిస్తే దాని ఫలితం ఎన్ని అనర్థాలకు దారితీస్తుందో



## రాశి కెరీర్?

ఊహించని విధంగా అతి తక్కువ కాలంలో తెలుగులో హీరోయిన్‌గా యమా బిజీ అయిపోయిన రాశి ఇటీవల ఓ కాంట్రవర్సీతో వార్తలకెక్కింది. తమ కూతురు రాశిని అశోక్ సామ్రాజ్ అనే వ్యక్తి కిడ్నాప్ చేసి పెళ్లి చేసుకోబోతున్నాడని పోలీస్ కంప్లయింట్ ఇవ్వడం, అది ఏమాత్రం నిజం కాదని రాశి కొట్టిపారేసి, తనని హీరోయిన్‌ని చేసిన అశోక్ అంటే తనకి గౌరవ భావం తప్ప మరొకటి లేదని చెప్పడం, తన తల్లిదండ్రులు ధనాశపరులని బహిరంగంగా చెప్పేయడం...ఇలా పత్రికలకెక్కింది రాశి. నిప్పులేనిదే పొగరాదన్నట్టు...రాశి వ్యవహారంలో కొద్దో గొప్పో విషయం వుండబట్టే బహిరంగమైందిప్పుడు. అయితే ఇలా గొడవలతో వున్న రాశిని ఇప్పుడు కొత్తగా సినిమాల్లో బుక్ చేయాలంటే నిర్మాతలు బాగా ఆలోచించాల్సిన పరిస్థితి వచ్చింది. ఎందుకంటే ప్రేమ పెళ్లి అంటూ అర్ధాంతరంగా మాయమైతే సినిమాల షూటింగ్ పరిస్థితి ఏమిటి? అనే సందేహం కలక్కమానదు. ఇంకా ఎంతో ఉజ్వల భవిష్యత్తున్న రాశి సినీ కెరీర్‌లో ఇలాంటి అపశృతులు పలకటం శోచనీయం. మరామె ఎలా చక్కదిద్దుకుంటుందో? వేచి చూడాల్సిందే!

-జె.ఎం.

# ఇస్...కారం కారం!

ఎర్రెర్ర మిరప, ఆకుపచ్చటి మిరప! చూడ్డానికి ఎంత అందంగా వుంటుందో అంత కారంగానూ వుంటుంది. ఈ విషయం మనందరికీ అనుభవమైనదే. పండు మిరప, పచ్చి మిరప ఆయా సీజన్లలో ఎంతో అందంగా రాసులు పోసి వుండడం చూస్తూనే వుంటాం. విశాలమైన పొలాల్లో ఈ మిరపకాయలు సొగసు లీనుతూ సుందరమైన ఎర్ర తివాసీలు పరిచినట్లుగా నయనానందం కలిగిస్తాయి.

కొత్త ఎండుమిర్చి ఊరగాయల్తో మైత్రి కలిపి సంవత్సమంతా జాడీల్లో ఎర్రదనంతో కులుకుతూ, నోరూరిస్తూ వుంటుంది. మరి కొన్ని మెత్తటి కారం రూపాన్ని ధరించి వంటల్లో, పిండి వంటల్లో తమ గుమాయింపుతో కొత్త కొత్త రుచులను మంట పెడుతూనే అందిస్తాయి. మరి కొన్ని సంవత్సరం అంతా ఉపయోగపడతాయి.

శాస్త్రవేత్తలు ఈ చిల్లీలు జెర్రీకి సంబంధించినవి అంటారు. కాయగూరల వ్యాపారులు వీటిని కూడా కాయగూరలుగానే భావించి తమ కూరలతోపాటు వీటినీ అమ్ముతారు. హార్టీ కల్చరిస్టులు మిరపను ఓ



పండుగా భావిస్తారు. ఇవి అమెరికా, ఆఫ్రికా, మెక్సికో, జపాన్ మున్నగు దేశాల్లో విరివిగా పండించబడుతున్న మిరప. మన దేశంలో సహితం తన ఘాటును అందిస్తోంది.

కారం కారంగా వుండే మిర్చిలో అనేక రకాలున్నాయి. కొన్ని సన్నగా, పొడుగ్గా వుంటే మరికొన్ని పొట్టిగా ఉంటాయి. ఇంకొన్ని లావుగా వుంటాయి. కాశ్మీర్ మిరపకాయ పొట్టిగా వుంటే మన రాష్ట్రంలోని గుంటూరు మిరప, కర్నాటకలోని మిరప పొట్టిగా, లావుగా వుంటాయి.

పొట్టి మిరపకాయలో యాసిడ్ ఎక్కువగా వుంటుంది. పొడుగు రకంలో కారం హెచ్చుగా వుంటుంది. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మిరపకాయకు ప్రాధాన్యత ఇస్తారు. ఇవి తమ వంటకాలకు సుగంధాన్ని ఆపాదిస్తాయని భావిస్తారు. మిరపలో వున్న కెప్సాయ్ సైన్ అనే పదార్థంవలన నోరు మండుతుంది. నోటికి కప్పులా వుండే పై భాగం భగ్గుమంటే పెదవులు గగ్గోలు పెడతాయి. కారప్పొడి ఉపయోగం



వంటింట్లోను, ఇడ్లీలపైనేకాక మోసగాళ్లకు కూడా వుంది. వారు కళ్లల్లో కారం కొట్టి డబ్బు సంగ్రహించుకుపోతూ ఉంటారు.

చరిత్రలో జరిగిన అనేక యుద్ధాల్లో సైనికులను నిరోధించడం కోసం ప్రజలు మిరప కారాన్ని కాల్చేవారు. ఆ పొగకు, ఘాటుకు తట్టుకోలేని శత్రు సైనికులు పలాయనం చిత్తగించేవారు.

ఎక్కువ కాలం తినడం మంచిదికాదని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నా కారాన్ని తగ్గించి ఆహార పదార్థాలను తింటున్న వారి సంఖ్య తక్కువగానే ఉంది. ప్రపంచ జనాభాలోని 25 శాతం ప్రజలు మిరపకాయలను తమ ఆహారాల్లో వినియోగిస్తున్నారు. ఇందులో విటనిమ్ 'ఎ', విటమిన్ 'సి'లు ఉన్నాయి. శాస్త్రజ్ఞులు బాధలను తొలగించే మందులను మిరప నుంచి రూపొందిస్తారు.

కారం గురించి చెప్పగానే మీకు కారపు తినుబండారాలపై దృష్టి పడింది కదూ! ఇక తప్పేదేముంది? కానివ్వండి!

**–కొడిమెల శ్రీరామమూర్తి**

---

తెలుసు గనుక, వెంకట్రావు గభాలున అతన్ని పట్టుకొని కాళ్లా వేళ్లాపడి లోనికి తీసికెళ్లి ఏమి చెప్పాడోగాని, అతను బైటికొచ్చి ఏడుస్తున్న సుందరిని బలవంతంగా లోనికి తీసికెళ్లాడు.

''సుందరీ ఏంటీ అల్లరి?-'' అన్నాడు వెంకట్రావు.

సుందరి మళ్లీ ఏడవటం మొదలెట్టింది.

''నువ్వూరుకో'' అని సుందరిని గద్దించి, ''ఏంటండీ! మిమ్మల్ని నమ్మి పనికి పెడితే దీన్ని పాడుచేస్తారా? దీని బతుకేం కావాలి?'' అన్నాడు కోపంగా.

''పొరపాటు మా ఇద్దరిలోనూ వుంది. అల్లరి పెట్టొద్దు. నేను డబ్బిస్తాను. వెళ్లిపోండి..'' అన్నాడు వెంకట్రావు.

అతను కొంచెంసేపు ఆలోచించి-''ఎంతిస్తావు'' అన్నాడు.

''పదివేలు''

''కాదు లక్ష కావాలి.''

''లక్షా!'' ఆశ్చర్యంగా అన్నాడు డాక్టరు.

''ఈమెకు జరిగిన అన్యాయానికి అది చాలా తక్కువ. పోలీసు రిపోర్టిచ్చామంటే నీ వుద్యోగం, పరువు మర్యాదలూ పోతాయి, జైలు పాలవుతావు. నీ భార్య ఏకాకి అవుద్ది..''

''ఏభై వేలిస్తాను''

''లక్షకు పైసా తక్కువైతే పుచ్చుకోను''

మరోదారిలేక వెంకట్రావు గదిలోకెళ్లి లక్ష తెచ్చియిస్తూ-

''ఇదిగో లక్ష రూపాయలు తీసికొని యీవూరు వదలిపొండి'' అన్నాడు కోపంగా.

సుందరి మామ డబ్బు తీసుకొంటూ- ''ఇంత జరిగాక యింకా యిక్కడుంటామేంటి-'' అని నోట్లు లెక్కపెట్టుకొని, సుందరిని తీసుకొని వెళ్లిపోయాడు.

జరిగిన భయంకర ఘటనను తలచుకొంటూ, ప్రమాదం నుండి తప్పించుకొన్నందుకు తేలిగ్గా ఊపిరి పీల్చుకొన్నాడు వెంకట్రావు.

ఏం చేస్తున్నారా అని కిటికీలోంచి చూచాడు.

వాళ్లు అవుటు హౌస్‌లోకెళ్లి, అయిదు నిమిషాల్లో ట్రంకుపెట్టె, మూట చెరొకటి పట్టుకొని గబగబా గేటు తీసి వెళ్తుంటే, ఓ రిక్షా వచ్చి ఆగింది. అందులోంచి వెంకట్రావు ఫ్రెండు రాజు దిగాడు. సుందరి మామ ఆ రిక్షాని మాట్లాడ్తుంటే, సుందరి రాజుని చూసి తలదించుకొని గభాలున మామ చాటుకెళ్లింది.

ఆ యిద్దరూ రిక్షాయెక్కి వెళ్లిపోయే వరకూ రాజు అక్కడే నిలబడి అనుమానంగా చూశాడు.

రాజు లోనికి వస్తూనే, గుమ్మంలోకొచ్చి ఆహ్వానిస్తున్న వెంకట్రావుతో-

''వెళ్ళే వాళ్లెవర్రా'' అడిగాడు.

''మా పనిమనిషి, దాని మామ-''చెప్పాడు.

వెంకట్రావు వాలకం చూచి-

''దాని వుచ్చులో నువ్వూ చిక్కుకున్నావా?'' అన్నాడు, అనుమానంగా.

''అది నీకు తెల్సా'' ఆశ్చర్యంగా అడిగాడు.

''తెల్సు, గుంటూరులో మా పనిమనిషి'' అంటూ జరిగిందంతా చెప్పాడు రాజు.

''నన్నూ నీకులాగే చీట్ చేసిందిరా!'' బాధగా అన్నాడు వెంకట్రావు.

''ఎంత వదిలించుకున్నావు'' నవ్వుతూ అడిగాడు రాజు.

''లక్ష'' చెప్పాడు తలదించుకొంటూ.

''లక్షే! నేను పాతికవేలతో వదిలించుకున్నాను. వీలున్నప్పుడల్లా మన దగ్గర డబ్బు గుంజుతూ, శృంగారంలో ముంచుతూ, జెండా ఎత్తేసే ముందు పథకం అమలు చేసి, భయపెట్టి డబ్బు గుంజి పారిపోతారు''

''వాడు దాని మామా?'' అడిగాడు వెంకట్రావు.

''మామ కాదు, దోమ! ఈ చీటింగులో దాని పార్టనరు. ఇద్దరూ కల్సి డబ్బున్న వాళ్లని వెతికి పనికి చేరతారు. ఆ సుందరి తన అందచందాలతో మగాళ్ళని లోబర్చుకొని- ఆఖరికి యిలా చేసి, రేప్ కేసు పెడతామని భయపెట్టి...'' అని రాజు చెబుతుంటే వెంకట్రావుకి ఇంకేమీ వినిపించడం లేదు. అప్పటికే అతని కళ్లముందు ప్రపంచం గిర్రున తిరుగుతోంది. ★